బాలలు హక్కులపై అవగాహన పెంచుకోవాలి

● జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి శ్రీవాణి

బాలల హక్కులపై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి శ్రీవాణి

పెన్‌పహాడ్, నవంబర్ 7 : నేటి సమాజంలో బాలలు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జడ్జి పి.శ్రీవాణి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో గురువారం జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ, పారా లీగల్ వలంటీర్ ఒగ్గు సోమన్న ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సంబంధించిన అన్ని అంశాలపై సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రతి జిల్లాలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీని ప్రారంభించారని తెలిపారు. నేడు విద్యార్థులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిలో ముఖ్యమైనది లైంగిక, మానసిక సమస్యలని, వాటికి సంబంధించి విద్యార్థులు ఈ అథారిటీకి సంబంధించిన టోల్ ఫ్రీ నంబర్ 15100కు నేరుగా తెలువచ్చన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల మదుసూదన్‌రెడ్డి, కార్యదర్శి ఉప్పు మల్లయ్య, కోర్టు కార్యదర్శి కీత పద్మ, ఎంఈఓ రవి, ఏఓ అనిల్‌కుమార్, పారా లీగల్ వలంటీర్స్ ఒగ్గు సోమన్న, ప్రవీణ, అంజయ్య, నాగయ్య, ధర్మారెడ్డి, మట్టయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఏఎల్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

సభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

తుంగతుర్తి, నవంబర్ 7 : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 9న జరిగే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జిల్లా రెండో మహాసభలను జయప్రదం చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని కోర్టు ఆవరణలో గురువారం సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. న్యాయవాదుల కోసం ఈ మహాసభల్లో కొత్త చట్టాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఐఏఎల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు తోగటి మురళి, ఫర్హీన్, న్యాయవాదులు గుగులోతు రాజారాం, ప్రతాప్, నాగరాజు, వజీర్, రాజు, సతీశ్ పాల్గొన్నారు.

పింఛన్ పెంపు కోసం 26న చలో హైదరాబాద్

● వీహెచ్‌పీఎస్ జాతీయ కోర్ కమిటీ కో-కన్వీనర్ రాంబాబు

సమావేశంలో మాట్లాడుతున్న అందె రాంబాబు

సూర్యాపేట టౌన్, నవంబర్ 7 : ఆసరా పింఛన్ల పెంపు కోసం ఈ నెల 26న వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో లక్షలాది మందితో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వీహెచ్‌పీఎస్ జాతీయ కోర్ కమిటీ కో-కన్వీనర్ అందె రాంబాబు అన్నారు. సూర్యాపేటలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన వీహెచ్‌పీఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్‌దారులకు రూ.4వేలు పింఛన్ పెంచుతామని చెప్పి నేటి వరకు అమలు చేయలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి నెలా 1న ఇంటింటికీ తిరిగి పెన్షన్ ఇస్తుంటే, తెలంగాణాలో 30వ తేదీ వరకు పెన్షన్ అందడం లేదని వాపోయారు. పెన్షన్ పెంపు కోసం ఈ నెల 1నుంచి 16వరకు అన్ని జిల్లాల్లో సదస్సులు, నవంబర్ 17 నుంచి 23వరకు అన్ని కలెక్టరేట్ల ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత సతీశ్, జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసీం, జాతీయ నాయకులు కర్ణ విజయరావు, రావి స్నేహలత, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ జహీర్, అధికార ప్రతినిధి పెరెల్లి బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు చింత సాంబయ్య, జిల్లా కార్యదర్శి మిద్దె సైదులు, బుల్లికొండ వెంకన్న, నూకపంగ గురువయ్య, బండి మల్లయ్య, కాలం శ్రీనివాస్‌రావు, మన్యం వీరాంజనేయులు, ఇంద్రాల పిచ్చయ్య, పుల్లారావు, శ్రీను, చింత జానయ్య, కవిత, మాదవి, వర్ష, రమణ, రాములమ్మ, పంతం నాగయ్య, కార్తీక్, రామచంద్రు, జంపయ్య, సైదులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు చివ్వెంల గురుకుల విద్యార్థి

అఖిల్

చివ్వెంల, నవంబర్ 7 : మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల(బాలురు) ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థి ఎం. అఖిల్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ విద్యాసాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 5న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 19- విభాగంలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, తుక్కుగూడలో ఈ నెల 8 నుంచి 10 వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

వైద్య విద్యకు అనుగుణంగా బోధించాలి : ఎంఈఓ

మాట్లాడుతున్న ఎంఈఓ కాటయ్య

పాలకవీడు, నవంబర్ 7 : జీవశాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులకు వైద్య విద్యకు అనుగుణంగా బోధించాలని మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య అన్నారు. మండలంలోని జాన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన జీవశాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జీవశాస్త్ర ఉపాధ్యాయులు బోధనా అభ్యసనను మెరుగు పరుచుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల్లో వైద్య విద్యను అభ్యసించాలనే సంకల్పం బలపడాలంటే నూతన మార్గాలను అనుసరించాలని సూచించారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కొండా లింగయ్య, ఉపాధ్యాయులు బూర వెంకటేశ్వర్లు, శౌరి, శ్రీనివాస రెడ్డి, సైదయ్య పాల్గొన్నారు.

రైతులకు వెంటనే ధాన్యం బోనస్ ఇవ్వాలి : సీపీఎం

మాట్లాడుతున్న పారేపల్లి శేఖర్‌రావు

గరిడేపల్లి, నవంబర్ 7 : ప్రభుత్వం ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంఎస్ భవనంలో గురువారం జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు సన్న వడ్లు ఎక్కువగా పండించారని, వాటికి క్వింటాకు రూ.500బోనస్ వెంటనే ఇవ్వాలని తెలిపారు. నాయకులు ఎస్‌కే యాకూబ్, యానాల సోమయ్య, తుమ్మల సైదయ్య, భిక్షం, అర్జున్, శ్రీనివాస్, పటాన్, మైబెల్లి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
★I, KONATHAM JAGADEESHWAR REDDY, R/o. House No. 2-1-72, Kasturi Bazar, Saibaba Temple Back Side, Ward-26, Suryapet Village & Mandal & District-508 213, T.S. Changed My Name is "KONATHAM JAGADISHWAR REDDY".
NT-339385

WANTED HELPERS
★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ రియల్ ఎస్టేట్ కాంటాక్ట్స్
సర్జాపురం రోడ్, సత్తిగూడ, సంగారెడ్డి
సికింద్రాబాద్ : 9182777626
సంగారెడ్డి : 9182777635
దేవరకొండ : 9182777635
హనుమకొండ : 9182777059
ఖమ్మం : 9182777030
ఉప్పల్ : 9182777030
కొత్తపేట : 9182777030
కరీంనగర్ : 9182777059
నిజామాబాద్ : 9182777030
కొత్తగూడెం : 9182777030

పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట రూరల్ : ఇమాంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, నవంబర్ 7 : జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో పూర్తి స్థాయిలో కొనుగోళ్లు ప్రారంభించాలని, కేంద్రానికి కేటాయించినవి మాత్రమే మిల్లులకు, సంబంధిత పత్రాలతో ట్రాన్స్‌పోర్టు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. వానకాలం వరి ధాన్యాం కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్న తీరుపై జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి అడిషనల్ డీఆర్‌డీఓ, డీపీఎంలతో గురువారం సమావేశం నిర్వహించారు. కేంద్రాల నిర్వహణ, కేంద్రాలక వసతులు, కమిటీలు నిర్వహించే విధానం తదితర వాటిపై రివ్యూ చేసి సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. ట్రక్ షీట్‌లు రవాణా అయిన వెంటనే 24గంటల్లో ట్యాబ్ ఎంట్రీ నమోదు చేయాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ పూర్తయిన వెంటనే 24గంటల్లో రైతుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేసేలా సిబ్బంది పని చేయాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని ఇమాంపేటలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. డీఆర్‌డీఓ పీడీ అప్పారావు, అడిషనల్ డీఆర్‌డీఓ సురేశ్, డీపీఎం ఆంజనేయులు, రత్తయ్య, లక్ష్మీనారాయణ, ఏపీఎం వెంకన్న, సీసీ సైదులు పాల్గొన్నారు.

ఇండ్లు కాలిపోయిన కుటుంబాలకు కలెక్టర్ తక్షణ సాయం

సూర్యాపేట/సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో గురువారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఉర్సు బాల రాజు, మహేశ్వరిల రెండు ఇండ్లు పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వెంటనే రెండు కుటుంబాలను కలెక్టరేట్‌కు పిలిపించారు. ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని తెలిపారు. అనంతరం వారికి తక్షణ సహాయం కింద రూ. 10వేలు అందించారు. అలాగే ఇంటికి కావాల్సిన దుప్పట్లు, బట్టలు, నిత్యావసర సరుకులు, వంట సామాన్లు అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇరిగి కోటేశ్వరి, సభ్యులు ఈశ్వర్ చంద్ర, ఆర్ఐ గోపి, కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్ 7 : మండలంలోని బూరుగడ్డ సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ మార్చేందుకు బూరుగడ్డ, కరక్కాయల గూడెం, గోపాలపురం, మర్రిగూడెం గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈ రాం ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

పశువుల పట్టివేత

కోదాడ రూరల్, నవంబర్ 7: అక్రమంగా హైదరాబాద్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న 26 పశువులను రూరల్ పోలీసులు పట్టుకున్న సంఘటన గురువారం మండల పరిధి దోరకుంట శివారు ఇండస్ట్రియల్ పార్కులో చోటుచేసుకుంది. కోదాడ పట్టణానికి చెందిన ఎండీ గులాం, ఎస్‌కే గౌస్ మరి కొంత మందితో కలిసి అనుమతులు లేకుండా పశువులను కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

నూతనకల్, నవంబర్ 7 : మండల పరిధిలోని సోమ్లాతండా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు గురువారం అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ, చిన్నారుల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ ఆయాలు పాల్గొన్నారు.

గుండ్లపల్లిలో కొండ చిలువ

మఠంపల్లి, నవంబర్ 7 : మండలంలోని గుండ్లపల్లిలో కృష్ణానది పరిసర ప్రాంతం నుంచి పాత కాలనీలోకి గురువారం కొండ చిలువ వచ్చింది. స్థానికులు భయభ్రాంతులకు గురై కర్రలతో అడవిలోకి తరిమే ప్రయత్నం చేస్తుండగా చనిపోయింది.

కూలీ రేట్లను పెంచాలి : సీఐటీయూ

హుజూర్‌నగర్, నవంబర్7 : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లను పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను అన్నారు. హుజూర్‌నగర్ గురువారం రైస్ మిల్లుల దినకూలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైస్‌మిల్లర్స్ గతంలో చేసుకున్న ఒప్పదం పూర్తి కావడంతో కూలీల నూతన డిమాండ్స్ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కూలీలు మంగమ్మ, అదెమ్మ, పద్మ, అంజమ్మ, చంద్రకళ, లింగమ్మ, కమలమ్మ పాల్గొన్నారు.

గర్భస్రావం చేస్తే చట్టరీత్యా చర్యలు

● డీఎంహెచ్‌ఓ కోటాచలం

మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం

సూర్యాపేట, నవంబర్ 7 : గర్భస్రావం చేయడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా చేసినా, ప్రోత్సహించినా చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం హెచ్చరించారు. స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో గురువారం పీసీపీఎన్‌డీటీ యాక్ట్ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో బాల బాలికల నిష్పత్తి గణనీయంగా తగ్గడం ఆందోళన కలిగిస్తుందన్నారు. గర్భంలో ఉన్నది ఆడపిల్లని తేలగా కొందరు అబార్షన్లను చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భస్రావం చేయించడానికి ప్రోత్సహించే ఆర్ఎంపీలు, కుటుంబ సభ్యులు చట్టరీత్యా కఠిన శిక్షార్హులని తెలిపారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్‌లను వెంటనే మూసి వేస్తామని చెప్పారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇస్తున్న మెడికల్ షాపులను మూసి వేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేవంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ చంద్రశేఖర్, పీఓ ఎంహెచ్‌ఎన్ అనితారాణి, డాక్టర్లు నజియా, విజయ మనోహరి, శ్రీశైలం, మనోహరరాణి, ఉమామహేశ్వరి, యమున పాల్గొన్నారు

చెట్లు నరికిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం

● ఎన్ఎస్పీ డీఈ అమరేందర్ రెడ్డి

చెట్లు నరికిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎన్ఎస్పీ, ఫారెస్ట్ అధికారులు

నేరేడుచర్ల, నవంబర్ 7 : మండలంలోని ఫత్తేపురం రెవెన్యూ శివారులో జాన్‌పహాడ్ మేజర్ కాల్వపై నాటిన టేకు చెట్లను నరికిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్ఎస్పీ డీఈ అమరేందర్ రెడ్డి హెచ్చరించారు. టేకు చెట్లు నరికిన ప్రదేశాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఎన్ఎస్పీ కాల్వపై కళ్లెం బ్రదర్స్ హైడ్రో పవర్ ప్లాంట్ యాజమాన్యం గతంలో టేకు చెట్లను పెంచిందని తెలిపారు. చెట్లను అనుమతులు తీసుకోకుండా పవర్ ప్లాంటులోని కొంత మంది వ్యక్తులు ఇతరులకు అమ్ముకున్నట్లు చెప్పారు. చెట్లను నరికి తీసుకెళ్తుండగా కొంత మంది ఎన్ఎస్పీ, ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేశారని అన్నారు. నరికిన చెట్లను గుర్తించామని, చెట్లు నరికిన, కొనుగోలు చేసిన వ్యక్తులపైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిశీలించిన వారిలో ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆనందర్ రెడ్డి, ఎన్ఎస్పీ ఏఈ సతీశ్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మల్లేశ్, బీట్ ఆఫీసర్ ప్రదీప్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

అమరులకు నివాళి

హుజూర్‌నగర్, నవంబర్ 7 : సోషలిస్టు సమాజాన్ని సాధించడమే అమరవీరులకు నిజమైన నివాళి అని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గురువారం హుజూర్‌నగర్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. పార్టీ నాయకులు రేణుక, వెంకన్న, అఖిల్, హుస్సేన్, భిక్షం, లక్ష్మి, పావని, మరియమ్మ, సత్తమ్మ, రేష్మ, రజాక్, శ్రీను పాల్గొన్నారు.

పాఠశాలల్లో చెకుముకి పరీక్షలు

మేళ్లచెర్వు, నవంబర్ 7 : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల్లో 8,9,10 తరగతుల విద్యార్థులకు గురువారం చెకుముకి టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో విజేతలుగా నిలిచిన వారు ఈ నెల 21న జరుగనున్న మండల స్థాయి పోటీలకు హాజరుకానున్నారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్ఎంలు, గణిత, విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటో కొనుగోలుకు దాతల సహకారం

కోదాడ రూరల్, నవంబర్ 7 : ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తికి సహకారం అందించడం అభినందనీయమని రూరల్ ఎస్ఐ అనిల్ రెడ్డి అన్నారు. మండల పరిధి కాపుగల్లు గ్రామ మాజీ సర్పంచ్ తొండపు సతీశ్, పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, ముత్తవరపు గిరి, సుధీర్, నరసింహారావు, రవి అదే గ్రామానికి చెందిన కాసాని తిరుపతిరావు ఆటో కొనుగోలుకు రూ.70వేలు ఆర్థిక సాయం అందించారు. గురువారం నూతన ఆటోను దాతలతో కలిసి ప్రారంభించారు. కాసాని రామయ్య, వీరయ్య, సుధాకర్, రామకోటేశ్వర్‌రావు, బోసు, వేణు పాల్గొన్నారు.

ఈ దారిలో వెళ్లేదెలా?

యాతవాకిళ్లలో ప్రమాదకరంగా ఉన్న దారి

మఠంపల్లి, నవంబర్ 7 : మండలంలోని యాతవాకిళ్ల రెవెన్యూ పరిధిలో వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయి అధ్వానంగా మారింది. రాకపోకలకు తీవ్ర రైతులు, వివిధ గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో 5 నుంచి 10రోజులు వరి కోతలు ప్రారంభం కానుండగా ధాన్యం, గడ్డి తరలింపు వంటి వాటికి సమస్యలు తప్పలేవు. ఈ రోడ్డు మార్గాన యాతవాకిళ్ల, కామంచికుంట తండా, బిల్యానాయక్ తండా, చెన్నాయిపాలెం రైతులు ఎక్కువగా వెళ్తారు. యాతవాకిళ్ల పొలాలకు ఈదారి నుంచే వెళ్లాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని మాజీ సర్పంచ్ సునీతాలాలూనాయక్, రైతులు కోరుతున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నూతనకల్, నవంబర్ 7 : సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు ఇంటి పరిసరాల్లో మురుగు లేకుండా చూసుకోవాలని సూచించారు. హెల్త్ సూపర్‌వైజర్లు తారమ్మ, మాణిక్యమ్మ, దేవిరెడ్డివెంకటరెడ్డి, అనుముల రవీందర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు క్షేత్ర స్థాయి తరగతులు

నడిగూడెం, నవంబర్ 7 : నడిగూడెం కేఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులు గురువారం నడిగూడెంలోని 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పనితీరును పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయ్‌నాయక్, అధ్యాపకులు కె. శ్రీధర్, సీహెచ్ కృష్ణ, బి.మహేశ్, డి.వీరన్న, మదార్, నగేశ్, ధనుంజయ్, నాగరాణి, హేమ, శైలజ పాల్గొన్నారు.

వేర్ హౌసింగ్ గిడ్డంగిలో..

నేరేడుచర్ల : ఒకేషనల్ కోర్సు విద్యార్థులు ఆన్ జాబ్ ట్రైనింగ్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ అన్నారు. వృత్తి విద్యా కోర్సులు ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులను గురువారం నేరేడుచర్ల వేర్ హౌసింగ్ గిడ్డంగికి తీసుకెళ్లి అవగాహన కల్పించారు. అధ్యాపకులు సైదులు, శ్రీనివాసులు, వెంకన్న, వీరునాయక్, ప్రసాద్, అపర్ణ, వీరేశ్ పాల్గొన్నారు.

స్కూల్ విద్యార్థులకు పోస్టాఫీస్‌పై అవగాహన

హుజూర్‌నగర్ : స్థానిక ఎస్ఆర్ఎం స్కూల్ 1, 2, 3 తరగతుల విద్యార్థులను గురువారం పోస్టాఫీసుకు తీసుకెళ్లి వాటి తీరుపై అవగాహన కల్పించారు. పోస్టు ఆఫీస్ ఐపీఓ సురేశ్ విద్యార్థులకు పోస్టాఫీసు విధులు, ఉత్తరాలు రాయడం, స్టాంపులు అంటించడం వంటి విషయాలను తెలిపారు. పోస్ట్ మాస్టర్ ఖాజా, ఎంఓ కోటయ్య పాల్గొన్నారు.

కోదాడ టౌన్ : విద్యార్థులు వివరిస్తున్న పోస్టుమాస్టర్ సునీల్

నేరేడుచర్ల : ఇంటర్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

కోదాడటౌన్ : కోదాడ పట్టణంలోని ఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం పోస్ట్ ఆఫీసును సందర్శించారు. హెడ్ పోస్టుమాస్టర్ సునీల్, కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్‌వీ నాయకులు


కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకుంటున్న అశోక్ నంద

నాగారం, నవంబర్ 7 : మండలంలోని ఫణిగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌వీ నాయకుడు ఎర్ర అశోక్‌నంద తన పుట్టిన రోజు సందర్భంగా గురువారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. గజ్వేల్‌లోని ఫామ్ హౌస్‌లో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మండల యూత్ నాయకులు వేల్పుల వెంకన్న, షేక్ సమీర్‌ఖాన్, నజీర్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

చదువుల తల్లికి మాజీ ఎమ్మెల్యే కిశోర్ చేయూత

విద్యార్థినికి ఆర్థిక సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే కిశోర్

తుంగతుర్తి, నవంబర్ 7 : మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని శిగ గౌతమికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అండగా నిలిచారు. ఎంబీబీఎస్ చదువుతో కోసం గురువారం రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. శిగ గౌతమి చిన్నతనంలోనే తల్లిదండ్రులు మృతి చెందారు. ఆమె బాగోగులను తాత శిగ రాములు, నానమ్మ చూసుకుంటున్నారు. చిన్నతనం నుంచి సర్కారు బడిలో చదవి, నీట్ ఫలితాల్లో ర్యాంక్ సాధించి మంచిర్యాల ప్రభుత్వ వైద్యశాలలో ఎంబీబీఎస్ సీటు పొందింది. గౌతమి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే కిశోర్ గురువారం హైదరాబాద్‌లో రూ.50వేలు ఆర్థిక సాయం అందజేశారు. మరింత పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించి, మరొకరికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థిని గౌతమి, కుటుంబ సభ్యులు గాదరి కిశోర్‌కుమార్‌కు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తునికి సాయిలుగౌడ్, కొండగడుపుల నాగయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేశబోయిన హరీశ్, పరశురాములు తదితరులు పాల్గ